ప్రకృతి శక్తులతో ప్రాణి పోరాడి బతకాలనుకుంటుంది. జీవపరిణామ శాస్త్రం అదే. అలాంటప్పుడు తనమీద దౌర్జన్యం చలాయించే మనిషిని యింకో మనిషి ఎదిరించడం తప్పవుతుందా?

# జీవన న్యాయం

సరిగ్గా ఆఫీసుకు రావాల్సిన టైము దాటిపోయిన ముప్పావు గంటకి పొడిదగ్గు, దాని వెనుక కాళ్ళీడుస్తున్న జోళ్ళచప్పుడు, గొడుగుని నేలకి తాటిస్తున్న ధ్వని – ఇవన్నీ కలిసి ఆదినారాయణ రూపంలో సెక్షన్‌లోకి ప్రవేశించేయి.

ఒక రకమైన విసుగుదలతో రాస్తున్న నోటు ఆపేసింది రమ. మరో అయిదు నిమిషాల్లో పెద్ద శబ్దంతో బీరువా తెరచి, ధన్ ధన్ మంటూ రెండు ఫైళ్ళని టేబుల్‌మీదకు గిరాటేసి, బర్ మంటూ కుర్చీయీడ్చి ధభేలుమంటూ కూలబడి, ఏదో వింత రకం జంతువు అరచినట్లు రెండు తుమ్ములు తుమ్మి పేపర్ తెరిచేడు ఆదినారాయణ.

రమ చిరాగ్గా కళ్ళు మూసుకుని వ్రేళ్ళతో కళ్ళను రుద్దుకుంది. 'ఇడియట్! ఆఫీసుకు లేటుగా వచ్చిందికాక, వెధవ న్యూసెన్సు వీడూనూ!' రమ కసిగా మనసులోనే తిట్టుకుంది.

"పైగా గ్రాడ్యుయేటట! ఎట్లా తగలబెట్టేడో! అసలు ఈ కాలేజీలు ఏం నేర్పుతున్నాయి? కాస్త లిటరేచరు, కాస్త సైన్సు, కాస్త హిస్టరీ.... ఎందుకివన్నీ యేడ్వను! కాస్త సభ్యత, మరి కాస్త సంస్కారం నేర్పని పనికిమాలిన డిగ్రీలు! ఏదైనా ఒక సబ్జెక్టు పూడబీకి నల్గురిలో మనిషి ఎలా ప్రవర్తించాలో, ఎలా మాట్లాడాలో నేర్పినా దేశం కాస్త బాగుపడిపోయేది!" ఇదీ రమ ఆలోచన.

రమనే పరిశీలిస్తున్న లలిత నవ్వింది. "ఎప్పుడూ వుండేదేగా! నోటు రాసుకో!" అంది.

"ఏం రాస్తాం! చూడు! సర్కస్ కంపెనీ తెరిచేడు" అంది రమ కసిగా. ఆదినారాయణ యిదంతా గమనించే పరిస్థితిలో లేడు. ఆ మధ్య ఒక రోజు అకస్మాత్తుగా దిక్కుతోచని పిల్లిపిల్ల ఒకటి బిక్కుబిక్కుమంటూ ఆ సెక్షన్‌లో ప్రత్యక్షమయింది.

ఆఫీసు ప్యూను అప్పలకొండ దాన్ని మురిపెంగా ఆడిస్తుంటే లలిత విసుగ్గా "అప్పలకొండా! దాన్ని బయట వదలితా!" అంది.

"ఉండనియ్యండమ్మా ఇది ఎలకల్ని కట్టేస్తది. ఫైల్సు పాడుకావు." అన్నాడు అప్పలకొండ అతి తెలివిగా.

"చాల్లే! ఆఫీసులో పిల్లుల్ని పెంచుతాతా కావాలంటే మీ యింటికి తీసికెళ్ళు" అంది రమ చిరాగ్గా.

"శతేవాశే! అదేం చేసింది? చక్కగా, తెల్లగా, ముద్దుగా వుంది దొంగముండ! ఉంచరా అప్పి! లంచ్ టైంలో కాస్త పడేస్తే అదే పెరుగుతుంది" అన్నాడు ఆదినారాయణ ఔదార్యంగా.

రమ, లలిత మరింక మాట్లాడలేదు. ఆదినారాయణతో వాదనంటే రమకసలు



గిట్టదు. ఎప్పుడైనా లలిత వాదించబోయినా "ఊరుకో లలితా, మనం మనుష్యులతో మాట్లాడాలి" అంటుంది.

ఆరోజునుంచి పిల్లిపట్ల ఆదినారాయణ చాలా శ్రద్ధ తీసుకుంటున్నాడు. అతను ఆఫీసుకి రాగానే అది అతని బల్లచుట్టూ మ్యావ్, మ్యావ్ మంటూ గిరికీలు తిరిగి దాని కృతజ్ఞత ప్రకటించుకొంటుంది. ఆదినారాయణ దాన్ని కాసేపు దువ్వి బల్లమీద కూర్చోబెట్టుకుని తన ఔదార్యం ప్రకటించుకుంటాడు.

పావుగంట అలా గడిచేక అతడు రాజకీయాల్లో పడిపోతాడు. తనతో పాటు తెచ్చుకున్న "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" క్షుణ్ణంగా చదివి, తన పక్క సీటు సన్యాసి రాజు దగ్గర వున్న "హిందూ" తిరగేసి అవతలి సెక్షన్నుంచి "తెలుగు డైలీ" తెప్పించుకుని పూర్తిచేసి ఒక్కసారి వళ్లు విరుచుకుని ఆవులిస్తాడు.

ఇంతసేపు అతని న్యూసెన్సు భరించిన రమ, లలితలకు సరిగ్గా అప్పుడే భయం పట్టుకుంటుంది.

అలా వళ్ళు విరుచుకుని ఆవులించేడంటే ఇక వుపన్యాసం ప్రారంభించబోతున్నాడన్న మాట! దేశం స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర్నుంచి ఎన్ని రకాల తగలడిపోయిందీ, రాజకీయాలు ఎంతగా అఘోరిస్తున్నదీ శోషొచ్చేటట్లు లెక్చరు దంచి, చివరికీ స్వేచ్ఛ ఆడాళ్ళని తగలబెట్టేసిందని- అందుకే పరిస్థితులిలా వున్నాయని ఫుల్‌స్టాప్ పెట్టేసేవాడు. అవకాశం వచ్చినప్పుడల్లా అవసరం లేకపోయినా ఆడజాతిని దుయ్యబట్టి అలవోకగా రమా, లలితల్ని పరిశీలిస్తుండేవాడు.

రమకి కోపంతో రక్తం మరిగిపోయేది. చేతిలోవున్న ఫైలు అతని మొహాన్న కొట్టాలన్నంత ఆవేశం పొంగుకొచ్చేది. మొదట్లో అతని స్వభావం తెలియని రోజుల్లో రమ, లలిత వాదనకి దిగేవారు. కాని వాళ్ళకి కొన్ని రోజులకి తెలిసిపోయింది- అతనితో వాదించడం తలకి రోకలి చుట్టుకోవడం లాంటిదని.

అందుకే ఆ రోజు నుంచి లోపల్లోపల ఎంత మండిపోతున్నా అతనితో వాదనకి దిగరు.

అసలీ న్యూసెన్స్ సరిగ్గా మూడు నెలల క్రితం ప్రారంభమయింది. వాళ్ళ డిపార్టుమెంటుకి సంబంధించిన ఇన్వెస్టిగేషన్ సెక్షనొకటి ఎక్కడా పెట్టేందుకు చోటులేక చివరకి రమావాళ్ళ హాలు పెద్దదిగా వుండటంతో అక్కడ ఇరికించేసేరు.

పంచపాండవుల్లా అయిదుగురితో ఆ సెక్షన్ అక్కడ వెలిసింది. సెక్షన్ హెడ్డెప్పుడూ ఆఫీసు కొచ్చిన పాపాన పోడు. ఎప్పుడూ ఒ. డి.లోనే వుంటాడు. జీతాల రోజునే అతని దర్శన భాగ్యం.

ఇకపోతే ఇద్దరు యు.డి.సి.లు- ఒకడు ఆదినారాయణ. మరొకతని పేరు సన్యాసి రాజు. పాపం ఇతని పేరు అదోమాదిరిగా వుందేగాని మనిషి టిప్‌టాప్‌గానే వుంటాడు. ఎప్పుడూ నలగని డ్రెస్సుతో, చెరగని క్రాపుతో, నిగనిగలాడే బూటుతో నాలుగు అప్‌టు డేట్ మాగజైన్స్ పట్టుకొని- సరిగ్గా టైమంటే టైమే అన్నట్లు ఒక్క నిముషం అటూ, ఇటూ కాకుండా తొమ్మిదిగంటలకి టంచన్‌గా సెక్షన్‌లో ప్రవేశిస్తాడు.

ఆ తర్వాత ఎంతో బిజీగా ఒక్కొక్క మాగజైను చాల జాగ్రత్తగా చదివేసి, కాస్సేపు ఆదినారాయణ లెక్చర్లు వింటూ నవ్వుతూ కూర్చుంటాడు. అప్పుడప్పుడు అతగాడు ఆడవాళ్ళని దుమ్మెత్తిపోస్తుంటే రమా, లలితల ముఖాల్ని చూస్తూ వాళ్ళ ఫీలింగ్స్ గమనిస్తూ సంతోషిస్తుంటాడు.

అతనిలోని గొప్పతనమేవిటంటే వాదనలోకి ప్రత్యక్షంగా దిగడు. అతని వుద్దేశ్యాలేవీ తేల్చడు. కాకుంటే అమాయకంగా రెండు ప్రశ్నలేసి ఆదినారాయణ్ణే రెచ్చగొడ్తాడు.

ఇకపోతే మరో టైపిస్టు. అమ్మాయే! అయితే ఈ లోకంతో నాకేం సంబంధం లేదన్నట్లు చీకటిగా వున్న ఓ మూలకి కూర్చుంటుంది. చాలావరకు నిద్రలోనే కాలాన్ని వెళ్ళబుచ్చుతుంది. ఆదినారాయణ వుపన్యాసాలు ఆవిడ చెవుల్లో దూరవు. ఆడవాళ్ళని తిడుతున్నప్పుడు ఆవిడ వులిక్కిపడదు. అతి సామాన్యంగా ఏ పిల్లినో, కుక్కనో అంటున్నట్లుగా ఏ భావం కన్పడకుండా చూస్తుంది. ఆఫీసు టైము మరో అరగంట వుందనగానే ఎవరో వెనుక తరుముకొస్తున్నట్లు పరిగెత్తుతున్నట్లు వెళ్ళిపోతుంది.

ఆవిడ వచ్చిన కొత్తలో మరో ఆడమనిషి దొరికినందుకు రమ, లలిత వుబ్బితబ్బిబ్బయి, పళ్ళన్నీ కన్పించేటట్లు నవ్వి పరిచయం చేసుకోబోయేరు.

వీళ్ళ ప్రశ్నలన్నిటికీ ఆవిడ యింటర్వ్యూలో జవాబులు చెప్పినట్లు పొడిగా చెప్పింది. వీళ్ళు కాఫీ యివ్వబోతే అలవాటు లేదంది. "లంచ్‌కి రండి" అంటే "ప్రొద్దున్నే చద్దన్నం తినొస్తాను నాకింక ఆకలి వుండదు" అంది.

"పోనీ తోచనప్పుడు మా సీటు దగ్గరకి రండి" అంటే "నాకు తోచకపోవడం వుండదు. రాత్రులు చంటిపిల్లతో నిద్ర వుండదు" అంది.

రమా, లలిత హతాశులయి ముఖముఖాలు చూసుకుని తమ సీట్ల కొచ్చి కూర్చున్నారు.


ఏరి ఏరి యిలాంటి రకాల్నందర్నీ ఓ సెక్షన్‌గా తయారుచేసి తమ సెక్షన్‌లో పెట్టినందుకు రమా, లలితలు తల పట్టుకున్నారు.

మొదట్లో రమకి ఆదినారాయణ మీద అంత దురభిప్రాయం లేదు. "ఏదో మాట్లాడటం చాతకాని మనిషి" అని సరిపెట్టుకుంది.

ఒకరోజు రమ సెలవు పెట్టాల్సి వచ్చింది. లీవ్ లెటర్ పంపేందుకు ఎవరూ దొరకలేదు.

సరిగ్గా అప్పుడే ఆదినారాయణ గుర్తొచ్చేడు. అతని యిల్లు ఒక ఫర్లాంగు దూరంలో వుంటుంది. రమ త్వర త్వరగా బయల్దేరింది.

సరిగ్గా తలుపు కొట్టబోతుండగా లోపలి



లాంటి మాటలు బయటకి దూసుకొచ్చేయి.

"అన్నం వండటం యింత సేపా? దరిద్రగొట్టు ముఖమా! ఇంతసేపూ ఎవడి వంక చూస్తూ కూర్చున్నావే?" అది ఆదినారాయణ గొంతు.

"ఏం చెయ్యమంటారు. కట్టెలు తడిసిపోయేయి. కిర్సనాయిలు తెమ్మని వారం రోజులుగా చెబుతున్నా. మీరు పట్టించుకోలేదు. వాడివంక, వీడివంక చూసే అలవాట్లు నాకు లేవు." ఆవిడ మాట పూర్తవకుండానే ఏదో విసిరేసిన చప్పుడు!

"ఛత్! దొంగముండ! జవాబులు చెబుతావా...." రమ మరింక వినలేక యింటికి సాధ్యమయినంత స్పీడుగావెళ్ళిపోయింది.

ఆ రోజునుంచి ఆదినారాయణంటే రమకి చెప్పలేని అసహ్యం.

"ఆఫీసుకి ఏ టైమ్‌కి రావాలో తెలియదు! పెళ్ళాంపట్ల ఎలా ప్రవర్తించాలో తెలియదు! ఆఫీసులో ఎలా మాట్లాడాలో తెలియదు! తోటివారిని ఎలా ట్రీట్ చెయ్యాలో తెలియదు! ఇలాంటి వాడా— దేశంగురించి మాట్లాడేది?' రమ మనసులోనే ఛీత్కారం చేసింది.

* * *

రోజూలాగానే ఆఫీసుకొచ్చిన ఆదినారాయణ పెంపుడి పిల్లికోసం నాలుగువేపులూ చూసి 'ఈ ముండేది?' అన్నాడు ఆప్యాయంగా.

అతని ప్రశ్నకి జవాబు చెప్పడానికి అప్పలకొండ అక్కడ లేదు.

"ఎవరూ. మీ పెంపుడు కూతురా?" నవ్వేడు సన్యాసిరాజు.

"అవునండి. ఎటుపోయిందో?" పేపర్ తిరగేస్తూ అన్నాడు ఆదినారాయణ.

మరి కాస్సేపు నిశ్శబ్దం.

"ఏవండీ ఈ వింత చూసేరా? ఏం రోజులండీ బాబూ!" అన్నాడు ఆదినారాయణ గట్టిగా అరుస్తూ వుపోద్ఘాతంలా.

"ఏవిటండీ. ఏం జరిగింది?" సన్యాసిరాజు ఆదుర్దా. రమ సెక్షన్నుంచి కూడా ఒకరిద్దరు తలలెత్తి ఏవిటన్నట్లు చూస్తున్నారు.

ఆదినారాయణ రమ, లలితల్ని క్రీగంట చూస్తూ పేపర్ గట్టిగా చదివేడు "భర్తని చంపిన భార్యట! చూడండి ఎంత ఘోరమో!"

"ఏవిటేవిటి? వివరంగా చదవండి" **అనుమదించిన** వుత్సాహంతో సర్దుకూర్చున్నాడు సన్యాసిరాజు.

"నారాయణపురంలో రాజయ్యానే నలభయ్యేళ్ళ వ్యక్తి తాగి భార్యని కత్తితో పొడవటానికి ప్రయత్నించగా ఆమె తనని రక్షించుకునే ప్రయత్నంలో రోకలిబండ విసరగా రాజయ్య తల పగిలి అక్కడికక్కడే మరణించేడు. పోలీసులు అతని భార్యని అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు" చదవడం ముగించి అందరివేపూ చూసేడు ఆదినారాయణ.

"పతివ్రతలు పుట్టిన దేశం కదండీ ఇది! ఆనాడు సావిత్రి మొగుడి ప్రాణాల కోసం యముడి కూడా పడింది. ఈనాడు మొగుణ్ని భార్యలు యమపురికి పంపు



తున్నారు" సన్యాసిరాజు కామెంట్‌కి లలిత చురుగ్గా అతనివైపు చూసింది.

అదే అతనిక్కావల్సింది!

"చూడండి. ఆడాళ్ళెలా తయారవుతున్నారో! మాట్లాడితే మొగుణ్ణి తపీమని టపా కట్టించేస్తున్నారు. ఇందడీ. మన భారతదేశపు ప్రగతి!" ఆదినారాయణ మగవాళ్ళని రెచ్చగొడ్తున్నాడు.

"అవునండి. స్వేచ్ఛ. స్వేచ్ఛ అంటూ వాళ్ళని నెత్తికెక్కించుకుంటే ఏం చేస్తారు?" ఎప్పుడూ ఏవిషయంలోనూ జోక్యం చేసుకోని రమ సెక్షన్‌లోని రామానందం కూడా మగవాడిగా తన అభిప్రాయం వెలిబుచ్చేడు.

రమ విస్తుపోయి చూసింది.

లలిత మరింక ఆగలేకపోయింది "ఏవిటండీ ఘోరం. ఘోరం అని ఎందుకలా గోలచేస్తారు. వాడు తాగి కత్తి తీసుకుని చంపబోతే మీకు న్యాయంగా కనిపించినట్లుంది" అంది ఆవేశంగా.

"అవును. అది అనాదిగా వస్తున్న ధర్మం. మొగుడు పెళ్ళాన్ని కొట్టొచ్చు. చంపొచ్చు. అది అందరికీ న్యాయంగానే కన్పిస్తుంది. తన ప్రాణం రక్షించుకునే ఆదుర్దాలో చేసిన పనికి అతను ఛస్తే భార్యది తప్పు!" అంది రమ వెటకారంగా.

"చూసేరా, ఆడవాళ్ళు ఎలా మాట్లాడేస్తున్నారో! భర్త మాటకు యెదురు చెబితేనే మహాపాపం అని తలచే పాత ఇల్లాళ్ళ కాలం కాదండీ యిది. కలియుగం!" ఆదినారాయణ కళ్ళు తిప్పుతూ అన్నాడు.

రమ కఠినంగా అంది "అవును యిది కలియుగమే! మగవాణ్ణి దేవుడని పూజించడానికి యిదేం త్రేతాయుగంకాదు. ఇప్పుడు ఆడవాళ్ళు పూర్వకాలపు పిచ్చివాళ్ళు కాదు. భర్తని సహచరుడిగా గౌరవిస్తారు. ఆత్మీయుడిగా ప్రేమిస్తారు. అంతేకాని ప్రాణంలేని బొమ్మవి చేసి పూజించలేరు.

పైగా ఒక్క విషయం మీరందరూ ఎందు కాలోచించలేకపోతున్నారో నాకర్థం కాదు. అక్కడ భార్య భర్తని చంపిందన్నది అసలు విషయం కాదు. తన ప్రాణాన్ని తీయబోతున్న ఒక ప్రాణిని తన ప్రాణాన్ని కాపాడుకునే ప్రయత్నంలో చంపింది. మీకు తెలియదా? గదిలో మూసి పెడితే పిల్లికూడా పులిలా తిరగబడుతుందని. దీనికిగాను మీరంతా ఆడవాళ్ళ గురించి చాలాచాలా లెక్చర్లిచ్చేస్తున్నారు. చదువుకున్నవాళ్ళు. ఈ తరం యువకులు కూడా యింత వెనకబడి ఆలోచించగలరని మాకిప్పుడే తెలిసింది. చాల సంతోషం."

రమ స్పీచ్‌కి హాలంతా నిశ్శబ్దమయిపోయింది. సన్యాసిరాజు రమ చివరి డైలాగ్‌లకి షాక్ తిన్నట్లు ముఖం మాడ్చుకుని తలొంచుకున్నాడు.

"మీరు చెప్పింది చాల కరెక్ట్" రామానందం రమని అభినందించి ఫైల్లో తల దూర్చేసేడు.

ఆదినారాయణకి రమ వుపన్యాసం నచ్చలేదు. కాని ఆవిడ తన వుపన్యాసంతో అందరి నోళ్ళూ మూయించేసింది. ఇప్పుడు తను మాట్లాడితే ఒక్కడే అయిపోతాడు. పైగా ఎప్పుడూ కాస్త రిజర్వ్‌డ్‌గా వుండి తన పని తాను చూసుకునే రమంటే కాస్తంత జంకు కూడా వుంది.

అందుకే ఇంకక్కడ నుంచి తప్పుకునే వుద్దేశ్యంతో బాత్రూమ్ వైపు దారితీసేడు.

అతడలా నోరు మూసుకుని వెళ్తుంటే లలితకి చెప్పలేని నవ్వొచ్చింది. రమ చేతులు పట్టుకుని గట్టిగా వూపుతూ "కంగ్రాట్స్" అంది.

మరో పదినిముషాల్లో బాత్రూమ్‌లోంచి

త్వరగా
మూలశంకకు
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కాతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేపనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే మున్ముందు శస్త్రచికిత్స అవసరముండదు!

3627 TG



మనకి అతి తక్కువగా తెలిసింది నమ్మినంత గట్టిగా మనమింక దేన్నీ నమ్మం.

—మైఖేల్ డిమాంటైన్

* * *

చదువరులకు విసుగును కలిగించిన పుస్తకాలు తెలుసుకాని, నిజంగా హానిని చేసిన పుస్తకాలు నాకింకా తెలియవు.

—వోల్టయిర్

* * *

మూర్ఖులు, మరణించినవారు ఎప్పటికీ తమ అభిప్రాయాలను మార్చుకొనరు.

—జె. ఆర్. లావెల్

* * *

ఒక ఒప్పందానికి వద్దామనుకునే వారెవరూ విప్లవాన్ని సాధించలేరు.

—కెమల్ అటాటుర్క్

* * *

అందరి జీవిత ధ్యేయం మరణమే.

—సిగ్మండ్ ఫ్రాయిడ్

* * *

విమర్శించడానికి స్వేచ్ఛనియ్యటమే ప్రజాస్వామ్యానికి పరీక్ష.

—బి. జి. డేవిడ్

* * *

స్వేచ్ఛగా ఉండాలనుకోవడమే స్వేచ్ఛగా ఉండటం.

—బి. లుడ్విగ్

* * *

బాధను తప్పించుకోవడమే జీవితంలోని కళ

—థామస్ జెఫర్‌సన్

* * *

శాంతిని బలవంతంగా సాధించలేం. అర్థం చేసుకుంటేనే దాన్ని సాధించగలం.

—ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

* * *

నువ్వనుకున్న విధంగా జీవితాన్ని గడవడమే ఏకైక విజయం.

—క్రిస్టఫర్ మోర్లీ

సేకరణ :

—యద్దనపూడి శ్రీనివాస్

గావుకేకలు వినపడ్డాయి. అందరూ ఆశ్చర్యంగా చూసేరు.

"దీనమ్మ....ఎలా పీకిందో ! దొంగ ముండకి రోజూ ముద్దలు వేసి పెంచేను....విశ్వాసం లేదు" ఆదినారాయణ నోటికొచ్చినట్లు తిట్టుకుంటూ లోపలి కొచ్చేడు.

క్షణంలో అతనిరూపంమారిపోయింది.

ముఖమంతా రక్కేసిన గాట్లు ! వాటినుంచి రక్తం స్రవిస్తున్నది.

"ఏవిటండీ, ఏవయింది ?" ఆదుర్దాగా అడిగేరు అందరూ. రమ, లలిత ఆశ్చర్యంగా చూస్తున్నారు.

"ఏముందండీ, ఆ పిల్లిముండ లేదూ ! అది బాత్రూమ్‌లో తగలబడింది. నేను లోపలికెళ్ళానో, లేదో ఎలా పీకిందో చూడండి" ఆదినారాయణ రక్తం తుడుచుకుంటూ అన్నాడు.

"అరె ! మీకు తెల్దేటి సార్ ! అది పిల్లల్ని పెట్టింది బాత్రూమ్‌లో. నేను చెబుదామనుకున్నాను" అన్నాడు అప్పుడే లోపలికొచ్చిన అప్పలకొండ.

"ఓర్నీ ! అయితే మాత్రం ! చచ్చేదానిలా వచ్చింది—అందరూ వద్దంటున్నా నేను దానికి తిండిపెట్టి పెంచేను. దొంగ ముండ !"

ఆదినారాయణ ఉక్రోషంగా తిడుతుంటే లలిత కిసుక్కున నవ్వింది.

రమ కోప్పడింది. "తప్పు లలితా ! అలా నవ్వకూడదు. తోటి మనిషి బాధ పడుతుంటే నవ్వెలా వస్తుంది ? రోజూ అన్నం పెట్టి ఎంతో ఆదరంగా చూస్తున్న ఆయన్నే పట్టుకు పీకుతుందా ? బొత్తిగా దానికి తెలివిలేదు. పిల్లికదూ ! దానికేం తెలుసు ? దాని పిల్లల్ని ఏవైనా చెయ్యడానికొచ్చేరనుకుని జాగ్రత్త కోసం ముందే పీకేసింది. కడుపు తీపికొద్దీ తన కడుపు కింత తిండి పెట్టిన వ్యక్తని కూడా ఆలోచించకుండా పీకేసింది. రోజూ ఆయన సీటు చుట్టూ ఎంతో కృతజ్ఞతగా తోకాడించుకుంటూ తిరిగే నేలకి జానెడు కూడా లేని అతి సాధు— పెంపుడు జంతువు కూడా తనకి అన్యాయం జరుగుతుందంటే సహించ లేదని మనకి అర్థం అవుతూనే వుందికదా ! అలాంటిది మెదడు, మనసు అన్నీవుండి తన సుఖానికి అన్ని విధాలా సహకరించే తోటిస్త్రీ తనప్రాణం రక్షించుకోవడానికి తనని భక్షించడానికి వచ్చిన మనిషిపై తిరగబడటంలో నేరంలేదని ఆయన గ్రహించ గల్గితే చాలు !"

★



అన్ని రకముల వంట పనులకు

JOHNSON

కుకింగ్ రేంజి

స్నో విజన్,

ఏలూరురోడ్డు, విజయవాడ—2.

Suvarna

## Sri Rama B.Ed / M.Ed Coaching Institute

NELLORE

(Branch : KURNOOL)

Principal : B. Ramasubbaiah
(Retired Lecturer, Govt. College of Education)

1. 3rd Batch of B.Ed from this institute and 2nd batch for M.Ed.
2. All graduates are eligible as in last year for B.Ed
All B.Eds are eligible for M. Ed.
3. Contact programmes and Exams at Nellore.
4. Personal and postal coaching.

Contact V. V. Sarma M. A., M.Ed,
B/B 353 B. Camp, Kurnool

if You wish to join at Kurnool. Apply for prospectus paying Rs. 2/-



## ఊహల్లో విహరించే జీవితాల మేఘాల్ని కలిపే విడదీసే గాలి — డబ్బు!

హోటల్ సరోవర్‌లో బయట టేబిల్ చుట్టూ వున్న పేము కుర్చీల్లో కూర్చున్నారు కొందరమ్మాయిలు. సంపూర్ణ యౌవనంతో వెలిగిపోతూ అవధుల్లేని ఆనందంతో తేలిపోతున్నారు. పరవళ్ళు త్రొక్కుతూ సాగే పిల్ల సెలయేరుల్లా నవ్వుల్తో, కేరింతల్తో, పరిసరాల్నే మరచిపోతున్నారు.

వారంతా ఆధునిక ఫ్యాషన్స్‌కి తగ్గట్టే యించుమించు ఆభరణ రహితంగానో, ఒక చిన్న సన్నని లాకెట్‌తోనో వున్నారు. వాళ్ళు ధరించిన దుస్తులు కూడా సింప్లిసిటీని ఉత్తమాభిరుచిని తెలియజేస్తున్నాయి.

సీరియల్

# డబ్బు

సింహప్రసాద్

నిన్నగాక మొన్ననే కాలేజీ వదిలిన యువతులు వాళ్ళు. నిన్ననే కాలేజీల్ని దాటేశారని అంటే - డిగ్రీలు తెచ్చుకున్నామని పేపర్లో చూసి ఇవాళ పార్టీ చేసుకుంటున్నారు స్నేహితురాళ్ళంతా కలసి.

ఇత్తడిబొమ్మల మధ్యనున్న పుత్తడి బొమ్మలా మెరిసిపోతోంది విద్య స్నేహితురాండ్ర మధ్య. ఆమె బి. యస్సీ సెకండ్ క్లాసులో పాసయింది. సన్నగా నాజూగ్గా పొడవనిపించని పొడవుగా కాస్త పసిమి ఛాయతో మెడలో ఒంటిపేట గొలుసుతో పువ్వుల చీరతో వీటన్నిటినీమించి పరిపూర్ణ యౌవనం తెచ్చే అందాలతో ఒక్కసారామెని చూసిన ప్రవరాఖ్యుడైనా సరే మరోసారి తలెత్తి చూడాలన్పించేలా వుంది. ముఖ్యంగా, స్నిగ్ధంగా వెన్నెల జల్లులా వుండే ఆమె నవ్వూ, కోటేరులా పొడుగ్గానూ చివర సూదిలానూ వుండి అదృష్ట సూచకమని చెప్పే ముక్కూ. ఆమెకి స్పెషల్ ఎస్సెట్స్ అని చెప్పక తప్పదు.

ఎవరో వేసిన జోక్‌కి విద్య నవ్వింది. పడీ పడీ నవ్వింది. నవ్వితే తుళ్ళిపడే వక్షాన్ని మరచి నవ్వింది. చీరకొంగు జారకుండా అదుముకుంటూ నవ్వింది.

ఆ నవ్వు స్నేహితుల కలవాటే. ఆమెతో సినిమాకెళ్తే ఏ చిన్న జోక్‌కైనా అలాగే నవ్వి హాల్లోని అందరిదృష్టీ తనవైపు తిప్పేసుకుంటుంది. వాళ్ళ చూపులుచూసి సిగ్గుపడి, అలా నవ్వకూడదనుకుంటుంది గాని నవ్వకుండా వుండలేదు.

ఆ నవ్వు ఆనందానికి చిహ్నం. ఆరోగ్యానికీ, నిష్కల్మష హృదయానికీ, అమాయకత్వానికీ చిహ్నం.

వాళ్ళనీ, విద్య నవ్వుని కూడా ప్రక్క టేబిల్ దగ్గర కూర్చున్న లాల్చీపైజామా యువకుడు చూశాడు. అతడి చూపుల్ని చూసిన విద్య తల వంచుకుని బలవంతాన నవ్వుని మింగేసింది. అలా అని అతన్నామె ఎరుగునా అంటే ఎరగదు. ఎరగదా అంటే ఎరుగును. ఎంచేతంటే ఆమె అతన్ని చాలాసార్లు లాల్చీపైజామాల్లోనూ ఒకోసారి చేతివేళ్ళ మధ్య సిగరెట్‌తో కూడా చూసింది. అతడు ప్రతిసారీ అలాగే సూటిగా ఆమె కళ్ళల్లోకి చూస్తుంటాడు. ఆమె కళ్ళు దించుకుంటుంది. అంతే. అంతకుమించి పరిచయం లేదు. పేర్లు తెలీవు. పెదవి విప్పి ఒక్క మాటా మాట్లాడుకోలేదు.

ఆమెనే చూస్తూ సిగరెట్టు దమ్మొకటి లాగి అనుకున్నాడు లాల్చీ యువకుడు- "పిచ్చిపిల్ల! జీవితం అంటే తెలీదుపాపం కాలేజీ జీవితమే జీవితం అనుకొంటోంది! జీవితం ఒకఅగాథమని, ఒక విషవలయం అని డబ్బు చేతిలోని కీలుబొమ్మని పాపం తెలీదు! తెలిసిన రోజున....?"

విషాదంగా, విరక్తిగా నవ్వుకుని అతడు వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళినవైపే ఆమె చూస్తోంటే స్నేహితురాళ్ళు నవ్వారు.

"ఎవరే?" అని ఒకరంటే "మిమ్మల్ని చాలా కాలంనుంచి కనిపెడుతున్నా. మూగ ప్రేమేమిటి?" అని నవ్వింది ఇంకో ఆమె.

"అదేం కాదే, అతడొకోసారి మైసూర్ శాండల్ సోప్‌లా వుంటాడు. ఇంకోసారి ఇంటర్వెల్ తర్వాతి దేవదాసులా వుంటాడు. భలే వింతైన మనిషిలే" అంది విద్య.

"మగాళ్ళని స్టడీ చేస్తున్నావన్నమాట. చెయ్యి తల్లీ బాగా చెయ్యి. త్వరగా చేసి థీసిస్ మాకు సమర్పించావంటే పి. హెచ్‌డి. రాకపోయినా మొగుళ్ళని కొంగున ముడేసుకోవడాని కుపయోగిస్తుంది" నీరజ అంది.

అంతా నవ్వారు.

"ఏమే? మీరు పెళ్ళిళ్ళు చేసుకోరూ? చెప్పినట్లువినే మొగుడు రావాలని కోరుకోవడంలేదూ? మరెందుకు నవ్వుతారు?" ఆమే అంది తిరిగి.

"సీరియస్‌గా తీసుకోకు తల్లీ చిన్నపిల్లలం."

మళ్ళీ నవ్వు పొంగింది.

కాలేజీ ముచ్చట్లూ, లెక్చరర్ల వేష